## చెక్‌పోస్టు దగ్గర అప్రమత్తంగా ఉండాలి:ఎస్పీ నాగేంద్రుడు

**నారాయణపేట ప్రతినిధి,జూన్ 29 ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ నాగేంద్రుడు గురువారం ఉదయం జిల్లా కేంద్రం ఎర్రమస్సగుట్ట చెక్‌పోస్టును ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అనంతరం స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ బక్రీద్ పండగ సందర్భంగా నారాయణపేట జిల్లా పరిధిలో అక్రమ రవాణాను నియంత్రించడానికి గోవులను వధశాలలకు తీసుకెళ్లకుండా మూడు చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడం జరిగింది. ఆయా చెక్‌పోస్టుల దగ్గర అప్రమత్తంగా ఉండి వాహనాలను తనిఖీ చేస్తూ పశువులు తీసుకువెళ్లే వాహనాలు పక్కాగా తనిఖీ చేయాలని చెప్పారు. ప్రతి ఒక్క పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలు తప్పకుండా అమలయ్యే విధంగా చూడాలని ఎలాంటి సమాచారం ఉన్నా నేరుగా కంట్రోల్ రూమ్ ఉన్నతాధికారులతో సంప్రదించాలని ఆయన సూచించారు.



## గాయకుడు సాయిచంద్‌కు ఘననివాళులు..

**నారాయణపేట ప్రతినిధి,జూన్ 29 ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యమ గాయకుడు రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ ఛైర్మన్ సాయిచంద్ ఆకస్మికంగా మృతి చెందడంతో గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు విజయసాగర్ చెన్నారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన ఆత్మశాంతికై 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014,2018 ఎన్నికల్లో తన ఆట పాటలతో ప్రతిపక్షాల జిమ్మిక్కులపై ప్రజలను చైతన్య పరచడంలో సాయిచంద్ ఆటపాటు కీలకమని చిన్న వయస్సులోనే బిఆర్ఎస్ పార్టీకి ఎనలేని సేవలనందిస్తూ రాష్ట్రస్థాయి పదవిని చేపట్టి బడుగు బలహీన వర్గాలకు సేవలు అందించారని ఆయన మరణం యావత్తు తెలంగాణాలోకి పాటు కళాకారులకు తీరని లోటని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గందె అనసూయ చంద్రకాంత్,మున్సిపల్ కౌన్సిలర్ మహేష్ కార్తీక్, మాజీ మార్కెట్ ఛైర్మన్ సరాఫ్ నాగరాజు, యూత్ అధ్యక్షుడు గడ్డం వినోద్, ప్రతాప్‌రెడ్డి, కన్ను జగదీష్, రెడ్‌క్రాస్ జిల్లా ఛైర్మన్ సుదర్శన్‌రెడ్డి,ఆలెనూరు వినోద్, నవీన్‌కుమార్, అడ్వకేట్ మారుతి చెన్నారెడ్డి, అడ్వకేట్ సూతరి రాంరెడ్డి, గట్టురఘు, మారుతి, మహేష్, శంకర్ పాల్గొన్నారు.



## ఆత్మ బలిదానాలు విద్యార్థులవి..
## రాజభోగాలు కేసీఆర్ కుటుంబానిది..!

మొదటి పేజీ తరువాయి భాగం..

ఖాయంగా తేలిపోయిందని ఆయన స్పష్టం చేశారు. సభకు వచ్చిన ప్రజలను చూస్తుంటే మక్తల్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ గెలవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ఎద్దుల రాజవర్ధన్‌రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు ఏపీ జితేందర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోహర్ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి బండారి శాంతకుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదిరెడ్డి జలేందర్‌రెడ్డి, రతంగ్ పాండురెడ్డి, బి.కృష్ణ, నాగురావ్ నామాజీ , సుదర్శన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ బాలమణెమ్మ, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు పగడాకుల శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి డి.నారాయణ,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు అనుజ్ఞారెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు, బీజేపీ నాయకులు జింకల కృష్ణయ్య,సబిరెడ్డి వెంకట్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్..!

మొదటి పేజీ తరువాయి భాగం..

అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 20 లక్షలు ఖర్చుచేయడం జరుగుతుందన్నారు. పేద, మైనార్టీ ముస్లిం సోదరుల శుభకార్యాలు, పెళ్లిళ్ల చేసుకోవడానికి షాదీఖానా, భవనం నిర్మాణం చేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్ గౌడ్, జడ్పీటిసి రాజశేఖర్, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మాజిద్, కౌన్సిలర్ మురళి, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, ప్రధాన కార్యదర్శి సాయిశ్యామ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు ధర్మనాయుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు భగీరథ వంశీ, సీతారాములు, బద్రి, కృష్ణ, వీరేష్, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

**త్యాగం, సహనం ఐకమత్యానికి ప్రతీక బక్రీదు**

**ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన జడ్పీ ఛైర్‌పర్సన్**

జిల్లా కేంద్రంలోని ఈద్గా వద్ద బక్రీద్ పండగ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనలో జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య హాజరై ముస్లిం సోదరులకు బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలియశారు. ఈసందర్భంగా సరితమ్మ మాట్లాడుతూ త్యాగం, సహనం, ఐకమత్యానికి ప్రతీకగా బక్రీదు పండగ జరుపుకోవడం జరుగుతుందని, ప్రవక్త ఇబ్రహీం త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ పండగ ప్రశాంతంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## ప్రజల కోసం ఏ త్యాగానికైన సిద్ధం...

మొదటి పేజీ తరువాయి భాగం..

పరుల అంతు తేల్చేందుకు రాబోయే శాసనసభ ఎన్నికల్లో తనకు మద్దతు పలుకాలని, తన విజయానికి కృషి చేయాలని ఆయన కోరారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎన్నికల సందర్భంలో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంలో తన మద్దతుదారులతో ఆయనకు మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. గతంలో అధికార పార్టీలో చేరిన ఆయన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించేందుకు కృషి చేశారని, అయినప్పటికి పార్టీలోకి వస్తే తాను స్వాగతిస్తానన్నారు. ఎమ్మెల్సీగా ఆయన నాలుగున్నర సంవత్సరాలు కొనసాగే అవకాశం ఉందని, ఈ పర్యాయం తనకు ఎమ్మెల్యే ఎన్నికల్లో సహకారం అందించాలని ఆ తదుపరి వచ్చే శాసనసభ ఎన్నికల్లో వారి కుమారుడికి అండగా నిలుస్తానన్నారు. పార్టీ అధిష్టానం కూడా సర్వే ప్రకారం టికెట్లను కేటాయిస్తామని పేర్కొనడం జరిగిందన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో సర్వనాశనం చేసే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న రాయలసీమ మరియు సంగమేశ్వర ఎత్తిపోతలపథకం పనులను ఎందుకు అడ్డుకోవడం లేదని,ఈప్రాజెక్టులు పూర్తైతే జిల్లా నాశనం తప్ప దన్నారు.సీఎం కేసీఆర్ వెంటనే రాజీనామా ఏయాలని, కాగ్ నివేదిక తప్పు పట్టడం జరిగిందన్నారు. మంత్రిహరీష్‌రావు అవగాహన లోపంతో వ్యాఖ్యలు చేస్తున్నారని,ఉస్మానియా ఆసుపత్రివైద్య విద్యార్థులకు విద్యను బోధించేందుకు మాత్రమే ఏర్పాటుచేయడం జరిగిందని, బస్తీ దవాఖానాల్లో ఎలాంటి ఆపరేషన్లు జరగవని,అది ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వంటి మాత్రమే గుర్తుచేశారు.తాను స్వార్థంకోసం రాజకీయాల్లోకి రాలేదని,ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి కూడా పార్టీలో చేరే సందర్భంలో అధికార పార్టీ బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎంత మందిని తీసుకు వస్తారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ నాగం శశిధర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అర్థంరవి,మండల పార్టీఅధ్యక్షులు కోటయ్య,మున్సిపాలిటి అధ్యక్షులు పాండు,నాయకులు మల్లయ్య గౌడ్, వాల్యానాయక్,వెంకట్రాములు,లక్ష్మయ్య,భీముడు,సత్యం,భీముడు తదితరులు ఉన్నారు.

## భక్తి శ్రద్ధలతో తొలి ఏకాదశి ఉత్సవాలు..

**వనపర్తి టౌన్,జూన్29,ప్రభాతవార్త:** పట్టణంలో తొలి ఏకాదశి వేడుకలను భక్తులు గురువారం ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారు జామునుండే జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయానికి భక్తులు చేరుకుని హరి నామస్మరణ చేస్తు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుండి సాయంత్రం వరకు ఆలయం భక్తుల సందడితో కిటకిటలాడింది. భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి ఇబ్బందులు కలగకుండా చూశారు. స్వామి వారి దర్శనం అనంతరం పూజారులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఆయ్యలూరి రఘునాథచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి లక్ష తులసి పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు.







# ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు..

**-ముమ్మరంగా ఖుర్బానీలు**

**-ముస్లింసోదరులతో కిటకిటలాడిన ఈద్గాలు(ప్రార్థన స్థలాలు)**

**దేవరకద్ర,జూన్ 29 ప్రభాతవార్త:** దేవరకద్రలో గురువారం బక్రిద్ (ఈద్–ఉల్–అజహా)పండుగ వేడుకలను ముస్లింసోదరులు ఘనంగా జరుపుకొన్నారు.ముస్లింసోదరులు ప్రతి ఏడాది బక్రిద్ పండుగను అత్యంత ఘనంగా నిర్వహిస్తారు.అందులో భాగంగానే ఈ ఏడాది కూడ బక్రిద్ పండుగ వేడుకలను భక్తిశ్రద్దలతో నిర్వహించారు.ఈ సందర్భంగా నూతన వస్త్రాలు ధరించి ముస్లింసోదరులు ఊరేగింపుగా ప్రార్థనా స్థలాల వద్దకు వచ్చి పండుగ నమాజును చదివారు. రెండు రకాతుల ప్రత్యేక నమాజు చేసిన తరువాత ఖుద్బాను విని తరించారు. అనంతరం కులమతాలకు అతీతంగా ఆలింగన చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.ఇళ్ళ వద్దకు వచ్చి తీపి వంటకాలను ఆరగించారు.ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్,కాంగ్రేస్ పార్టీ మండల అధ్య క్షుడు కుర్వ రాందాసు ఈద్గా వద్దకు వచ్చి ముస్లింసోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణంలోని ముస్లింసోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.గొర్రెపొట్టేళ్ళను ఆల్లా మార్గంలో ఖుర్బాని ఇచ్చారు. అనాదిగా ఈ సాంప్రదాయంగా అనవాయితీగా వస్తుంది.అందులో భాగంగానే ముస్లింసోదరులు ఖుర్బానీలు ఇచ్చారు.



దేవరకద్రలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింసోదరులు

**-కౌకుంట్ల,కోయిల్‌సాగర్,చౌదర్‌పల్లిలలో..**

దేవరకద్ర మండలంలోని కౌకుంట్ల,కోయిల్‌సాగర్,చౌదర్‌పల్లి,బస్వాపూర్ గ్రామాలలో కూడ గురువారం బక్రిద్ (ఈద్–ఉల్–అజహా)పండుగ వేడుకలను ఆయాముస్లింసోదరులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఈద్గాల వద్దకు వచ్చి ప్రజాప్రతినిధులు వచ్చి ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రదీప్‌కుమార్‌గౌడ్



దేవరకద్రలో శుభాకాంక్షలు తెలుపుకొంటున్న యూత్‌నాయకులు

# ఉద్యమ గొంతుక.. మూగబోయింది..!

మొదటి పేజీ తరువాయి భాగం..

తెలంగాణ జాతికే తీరని లోటన్నారు. ఎప్పుడు ఫోన్ చేసినా అన్నా అంటూ ఆప్యాయంగా పలకరించే ఓ కుటుంబ సభ్యున్ని కోల్పోయినట్లు ఉందని చెప్పారు. మంచి భవిష్యత్తు ఉన్న నాయకుడని తెలంగాణ సమాజం కోల్పోయిందని, సాయచంద్ మరణవార్తను జీర్ణించుకోలేకపోతున్నామన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సాయిచంద్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. తెలంగాణ ఉద్యమం సమయం నుంచి తన వెన్నంటే ఉండేవారని, మంచి ఆప్తుడిని, ఓ మిత్రుడిని కోల్పోయినట్లు ఉందని శోకాతప్త హృదయాలతో అన్నారు. ఎక్కడ సభలు, సమావేశాలు నిర్వహించినా సాయిచంద్ ఆట,పాట లేనిదే కార్యక్రమం పూర్తయ్యేది కాదని,తెలంగాణ సమాజం గొప్ప కళాకారుని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.సాయిచంద్ అకాల మృతి పట్ల ఎమ్మెల్యే తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో, పునర్నిర్మాణంలో సాయిచంద్ ఎంతో కీలకమన్నారు. సాయిచంద్ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతున్ని ప్రార్థించారు.

### పాలమూరు మట్టి పరిమళం సాయిచంద్

**– నివాళులర్పించి, కన్నీటిపర్యంతమైన మంత్రి నిరంజన్‌రెడ్డి**

**వనపర్తి,జూన్29,ప్రభాతవార్త:** పాలమూరు జిల్లా ఒక మట్టి పరిమళాన్ని కోల్పోయిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ సాయిచంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కన్నీటిపర్యంతమయ్యారు. మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ... పేద ఇంటిబిడ్డ,గానకోకిల ఉస్మానియా విద్యాలయంలో విద్యార్థి నాయకుడిగా తెలంగాణ ఉద్యమంలో చాలా క్రియాశీలక పాత్ర పోషించిన ఉద్యమ నాయకుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి, గాయకుడు సాయిచంద్ అని అన్నారు. ఇంత చిన్న వయసులోనే తాను భౌతికంగా దూరం కావడం చాలా చాలా బాధకరమని వాపోయారు. గొప్ప భవిష్యత్ ఉన్న వ్యక్తి, పాలమూరు ప్రజల జీవితాల పట్ల చాలా అవగాహన కలిగిన వ్యక్తి సాయిచంద్ అని ఆయన అన్నారు. భావితరాల ప్రజలకు ఉపయోగపడే గొప్ప వ్యక్తిని కోల్పోయామని ఆయన తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఒక తమ్ముడిలా, ఒక కొడుకులా ఉద్యమ అనుబంధంతో పాటు వ్యక్తిగతంగా చాలా మంచి ఆత్మీయుడని ఆయన అన్నారు. రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ ఛైర్మన్ గత రెండేళ్లుగా ఉన్న సాయిచంద్ తెలంగాణ మలిదశ పోరాటంలో క్రియాశీలక పాత్ర పోషించడానికి గుర్తు చేశారు. అనునిత్యం ప్రజలకు ఏదైనా మంచి జరగాలని తపన, ఆరాటం ఉన్న వ్యక్తి అని తెలిపారు. సాయిచంద్ మరణవార్త తట్టుకోలేకపోతున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో మున్సిపల్ ఛైర్మన్ గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, టీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

**సాయిచంద్‌ను చూసి భావోద్వేగానికి గురైన ఎమ్మెల్యే ఆల**

**దేవరకద్ర,జూన్ 29 ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యమకారుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్, ప్రముఖ గాయకుడు సాయిచంద్ పార్థివ దేహాన్ని చూసి గురువారం దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఒక్కసారిగా భావోద్వేగానికి గురయ్యారు. దేవరకద్ర నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఏ కార్యక్రమాన్ని నిర్వహించినా ఎమ్మెల్యే ఆల ఆహ్వానం మేరకు సాయిచంద్ ఖచ్చితంగా హాజరయ్యేవారు. తమ ఆట, పాటలతో ఎంతగానో అలరించేవారు. దీంతో సాయిచంద్ మరణవార్త విన్న తర్వాత ఎమ్మెల్యే ఆల ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. వెంటనే హుటాహుటిన సాయిచంద్ గ్రామానికి వెళ్లి సాయిచంద్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. సాయిచంద్ పార్థివ దేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.



సాయిచంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

## సాయించంద్ మృతి పట్ల బీఆర్ఎస్ నాయకుల ఘన నివాళి

**శ్రీరంగాపూర్,జూన్29,ప్రభాతవార్త:** రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్,కవి,ప్రముఖగాయకుడు,తెలంగాణ ఉద్యమకారుడు సాయిచంద్ మృతి తెలంగాణకు తీరని లోటు అని, ఆయన మృతి పట్ల మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో గురువారం సాయిచంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సర్పంచ్ వినీలరాణి కురుమయ్య,మండల అధ్యక్షుడు వెంకటస్వామి, గ్రామఅధ్యక్షుడు మహేష్ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమంలో సాయిచంద్ పోషించిన పాత్ర మరిచిపోలేనిదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని, మనకు జరిగిన దోపిడీని ప్రజలకు వివరించడంలో సాయిచంద్ కీలకపాత్ర పోషించాడని, సాయిచంద్ గుండెపోటుతో హఠాత్మరణం చెందడం తీవ్రంగా కలచివేసిందని, ఉద్యమ సమయంలో తెలంగాణ యాసను, గోసను అనేక వేదికలపై పాట రూపంలో పాడి తెలంగాణ ప్రజల మనస్సులను గెలుచుకున్నారని, యావత్ తెలంగాణ ప్రజానీకాన్ని తన పాట మాటతో చైతన్యవంతులను చేసి రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించడం జరిగిందన్నారు. తెలంగాణ కోసం జరిగిన పోరాటంలో ఎక్కడ ఏ కార్యక్రమం జరిగినా తన గొంతుకతో ఉద్యమ ఆకాంక్షను ప్రజా క్షేత్రానికి తెలియజెప్పిన గొప్ప ఉద్యమకారుడు అని అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజల్లోకి చేరవేయడంలో నూతన పాట ద్వారా ముఖ్య పాత్ర పోషించాడన్నారు. ఎక్కడ ఏ ముఖ్య సమావేశం జరిగినా సాయిచంద్ తన పాటతో ప్రజలందరినీ అలరించేవాడని గుర్తు చేసుకున్నారు. సాయిచంద్ పాట తెలంగాణ ప్రజలందరి గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తుందన్నారు. మన వనపర్తి జిల్లాకు చెందిన సాయిచంద్ మృతి ఉమ్మడి పాలమూరుకు , తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటు అని పేర్కొన్నారు. సాయిచంద్ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చీర్ల శివసాగర్, డాక్టర్ కురుమన్న, గణపతి, గ్రామస్తులు తదితరులు పాల్గొని సంతాపం వ్యక్తం చేశారు.



రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ సాయిచంద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు

**శ్రీరంగాపురం,జూన్29,ప్రభాతవార్త:** దైవభక్తికి, త్యాగానికి బక్రీద్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని మండల ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. గురువారం బక్రీద్ పర్వదినం సందర్భంగా ముస్లీం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. బక్రీద్ పండుగ భక్తి, త్యాగం, కరుణ, విశ్వాసం, సేవ అనే గొప్ప గుణాలను ప్రజల్లో పెంపొందిస్తుందని అన్నారు. ధనిక,పేద అన్న తారతమ్యం లేకుండా, రాగ ద్వేసాలకు అతీతంగా ముస్లీంలు అందరూ ఈ పండుగను భక్తిశ్రద్దలతో నిర్వహించుకుంటారని, అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎప్పుడు ఉండాలని వారు ఆకాంక్షించారు. మండల కేంద్రంలో బక్రీద్ సందర్భంగా ముస్లీందరూ మసీదు నుండి ర్యాలీగా బయలుదేరి వెళ్లి ఈద్గాలో నమాజ్ చేయడం జరిగింది. అనంతరం ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు ఆరిఫ్, మసీదు కమిటీ అధ్యక్షులు వహీద్దిన్, ఉపాధ్యక్షులు ఖాదర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జలీల్, మజీద్ కమిటీ సభ్యులు షమీ, షఫీ, సిరాజుద్దీన్, సయ్యద్, అలీమ్, జావిద్, నాసర్, ఖయ్యుం, ఖాదీర్, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.



మసీదు నుండి ఈద్గాకు ర్యాలీగా వెళ్తున్న ముస్లీం సోదరులు

## మండలంలో ఏడు ప్రభుత్వ పాఠశాలలను
# దత్తత తీసుకున్నసినీనటి మంచు లక్ష్మి ప్రసన్న..
### పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతుల కల్పన

**ఇటిక్యాల,జూన్ 29 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో కూడా ప్రైవేట్ కార్పోరేట్ స్థాయిలో విద్యార్థులకు ఇంగ్లీష్ బోధన, పాఠశాలలో తరగతి గదులలో మౌలిక వసతులు కల్పించేందుకుగాను టీచ్ ఫర్ ఛేంజ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఫౌండర్, సినీనటి మంచు లక్ష్మి ప్రసన్న జోగులాంబ గద్వాల జిల్లాలోని 30 ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకునేందుకు ముందుకు వచ్చారు. ఇదే సందర్భంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, జిల్లా విద్యాధికారి సిరాజుద్దిన్ సమక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సినీనటి లక్ష్మి ప్రసన్న ఒప్పందం కుదుర్చుకున్నారు. అందులో భాగంగా ఇటిక్యాల మండలంలోని 2 ప్రాథమికోన్నత పాఠశాలలు గార్లపాడు తిమ్మాపూర్ 5 ప్రాథమిక పాఠశాలలు కొండేరు, చాగాపూర్, మునగాల, ఇటిక్యాల, వేముల గ్రామాల పాఠశాలలను సినీనటి మంచు లక్ష్మిప్రసన్న దత్తత తీసుకున్నారు. పాఠశాలల్లో సరికొత్త బోధనా విధానాన్ని అవలంబిస్తూ విద్యార్థులకు సులభంగా ఇంగ్లీష్ నేర్చుకునే విధంగా శిక్షణ పొందిన నిపుణుల ద్వారా బోధనా పద్ధతులను రూపొందించి అమలు చేస్తున్నట్లు ఆమె వివరించారు. కార్యక్రమంలో విద్యాబోధన మూడు స్థాయిల్లో జరుగుతుందని 1 నుండి 5వ తరగతి వరకు ఇంగ్లీష్ బోధన పద్ధతి విద్యార్థులకు అందించడం జరుగుతుండగా అదేవిధంగా పాఠశాలల్లో టివిలు, వాల్‌పెయింటింగ్, కార్పెట్స్, బోధన సామాగ్రి పాఠశాలలకు అందిస్తున్నట్లు సినీనటి మంచు లక్ష్మిప్రసన్న తెలిపారు. మండలంలో 7 ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసుకున్న సందర్భంగా తమ పిల్లలకు కార్పోరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో కూడా ఇంగ్లీష్ బోధన అందుతుండడంతో ఆ గ్రామాల విద్యార్థులు, ప్రజలు సినీ నటి మంచు లక్ష్మి ప్రసన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## దర్గాలో ప్రదీప్‌కుమార్‌గౌడ్ ప్రార్థనలు

**దేవరకద్ర,జూన్ 29 ప్రభాతవార్త :** దేవరకద్రలోని రహిమాన్ ధూలే దర్గాలో గురువారం టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బక్రీద్ పర్వదిన వేడుకల సందర్భంగా ఆయన దర్గా వద్దకు వచ్చి ఈ ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన ఫాతెహా కార్యక్రమంలో కూడా ఆయన పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు కురువ రాందాస్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఫారూఖ్ అలీ, కో ఆప్షన్ సభ్యుడు ఖదీర్‌పాషా, గౌస్ పాల్గొన్నారు.



## ఈవీఎంల మొదటిస్థాయి తనిఖీలు

మొదటిపేజీ తరువాయి భాగం..

ప్రతినిధుల సమక్షంలో పరీక్షించారు.ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. ఎఫ్ఎల్‌సి (ఫస్ట్ లెవెల్ చెకింగ్) ఈ నెల 29వ తేదీ నుండి వచ్చేనెల 7వ తేదీ జులై ఉదయం 9 గం.ల నుంచి సాయంత్రం 7 గం.ల వరకు అన్ని పార్టీల ప్రతినిధుల ముందు ఈవిఎం గోడౌన్‌లో ఉన్న ఈవిఎంలు, బియు,సియు, వివి ప్యాట్‌లను మొదటి స్థాయి చెకింగ్ పరీక్షించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, ఆర్డీఓ రాంచందర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ జగదీశ్వర్, ఏఓ నర్సింగ్‌రావు, తహసిల్దార్ దానయ్య, డిటిలు, అన్ని పార్టీల ప్రతినిధులు, సుదర్శన్‌రెడ్డి, బలరాం పాల్గొన్నారు.

## శ్రీకాంత్‌ను సన్మానించిన జిల్లా ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు

**నారాయణపేట ప్రతినిధి,జూన్ 29 ప్రభాతవార్త :** ఉట్కూర్ పెద్ద చెరువు వద్ద బుధవారం చాకలి బాలప్ప చేపలు పట్టేందుకు వెళ్లి వలను తీస్తుండగా వల చుట్టుకుని నీటిలో మునిగిపోయాడు. అది గమనించిన మగ్దుం పూర్ గ్రామానికి చెందిన యువకుడు శ్రీకాంత్ వెంటనే నీటిలోకి దూకి ఆ వ్యక్తిని రక్షించాడు. స్పృహ కోల్పోయిన బాలప్పను సిపిఆర్ చేయడంతో బ్రతికాడు. అతన్ని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. ఒక నిండు ప్రాణాన్ని కాపాడిన శ్రీకాంత్ ధైర్యాన్ని మెచ్చుకుని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ వెంకటేశ్వర్లు అభినందించి సన్మానించారు. ఉట్కూర్ ఎస్సై రమేష్, పెద్దజట్రం ఎంపిటిసి కిరణ్‌కుమార్ ఉన్నారు.



## జిల్లా జైలర్ పర్యవేక్షణాధికారికి సన్మానం..



జిల్లా జైలర్ పర్యవేక్షణాధికారికి సన్మానిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్29, ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా జైలులో ఖైదీలకు అందుబాటులో ఉంటూ వారి నిత్యావసరాలు, యోగక్షేమాలు తెలుసుకుంటున్న జిల్లా జైలు పర్యవేక్షణాధికారి ఎం వెంకటేశంను సహాయ ఫౌండేషన్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి సన్మానించారు. ఖైదీల సంక్షేమానికి కృషిచేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సహాయ ఫౌండేషన్ అధ్యక్షుడు టంకరి శివప్రసాద్, అంతర్జాతీయ వీఐపీ డాక్టర్ వంశీకృష్ణ, ఫౌండేషన్ సభ్యుడు భారత్‌చారి, రవీంద్రచారి, జయాకర్, శ్రీనివాస్ యాదవ్, రాజు, హన్మంతు, బ్రహ్మంచారి, అనిల్ పాల్గొన్నారు.

## త్యాగానికి నిలువెత్తు నిదర్శనం..
# బక్రీద్ పండుగ

**- ముస్లీం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన మేఘారెడ్డి**



ఈద్గా దగ్గర మాజీ మంత్రి డాక్టర్ జి.చిన్నారెడ్డితో కలిసి ముస్లీం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీపీ మేఘారెడ్డి

**వనపర్తి, జూన్29, ప్రభాతవార్త:** త్యాగానికి నిలువెత్తు నిదర్శనం బక్రీద్ పండుగ అని అంతటి విశిష్టత గల బక్రీద్ పండుగ వేడుకను గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో ముస్లీం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. గోపాల్‌పేట రోడ్డులో గల ఈద్గా దగ్గర ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వనపర్తి నియోజకవర్గం నాయకులు పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి, మాజీ మంత్రి చిన్నారెడ్డి తో కలిసి ఈద్గా దగ్గరికి వెళ్లి ముస్లీం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అందరూ సుఖశాంతులతో ప్రశాంత వాతావరణంలో జీవనం కొనసాగించాలని అందరిపై అల్లా కరుణ దయ చూపాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు సత్యారెడ్డి, సాయిచంద్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్, కౌన్సిలర్ బండారు రాధాకృష్ణ, సత్యశీలారెడ్డి, కోట్లరవి, మార్కెట్ కమిటీమాజీ డైరెక్టర్ జగత్‌పల్లి గట్టుయాదవ్, యాదయ్య, గొర్ల జాన్, అబ్దుల్లా, ఎండి బాబా, ఎండి హనీఫ్, కమర్‌మియా, ఎండి రహీం, సమ్మద్, చీర్ల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.




వనపర్తిలో ఈద్గా దగ్గర బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీపీ మేఘారెడ్డి

## క్షయ వ్యాధి రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి**



టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం అందజేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి వైద్య విభాగం, జూన్29, ప్రభాతవార్త:** క్షయవ్యాధి రహిత సమాజాన్ని నిర్మిద్దాం అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలోని క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించే విధంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు కృషి చేయడం అభినందనీయమని అన్నారు. క్షయ వ్యాధిగ్రస్తులు వైద్యుల సలహాలు, సూచనలు పాటిస్తూ ప్రభుత్వం అందిస్తున్న మందులు క్రమం తప్పకుండా వాడి వ్యాధిని పూర్తిగా తరిమివేయాలని పిలుపునిచ్చారు. తన సొంత డబ్బులతో ఏర్పాటు చేసిన పౌష్టికాహార కిట్లను 239 మందికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయవ్యాధి నిర్మూలన ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సాయినాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, వైద్యఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా వైకుంఠనాథునికి లక్ష పుష్పార్చన




స్వామివారి లక్ష పుష్పార్చన నిర్వహిస్తున్న అర్చకులు, దిగుడు మెట్లను ప్రారంభిస్తున్న దృశ్యం

**చిన్నచింతకుంట, జూన్ 29 ప్రభాతవార్త:** ఆషాడ శుద్ధ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారంకలియుగ ప్రత్యక్ష దైవమైన, పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీకురుమూర్తి స్వామి ఆలయంలో వైకుంఠనాథునికి లక్ష పుష్పా ర్చన పూజలను వేద పండితులు భకినత శ్రద్ధలతో అత్యంత వైభవంగా జరిపించారు. స్వామివారి ప్రధానాలయంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుని ఉత్సవ విగ్రహాలను ఉంచిఆలయ అర్చకులు వేదమంత్రోచ్చరణల నడుమ లక్ష పుష్పార్చన పూజను శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివారి లక్ష పుష్పార్చన పూజలో భక్తులు పాల్గొని పునీతులయ్యారు. తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా శ్రీకురుమూర్తి కొండకు భక్తులు తరలివచ్చారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం లక్షపుష్పార్చన పూజలో పాల్గొన్నారు. తొలి ఏకదశి పర్వదినం సందర్భంగా శ్రీకురుమన్న కొండకు నూతన దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. ఉపవాస దీక్షలు చేపట్టి మరసటి రోజు ఇష్ట దైవాలకు నైవేద్యం సమర్పించిఉపవాస దీక్షలనువిరమిస్తారు. మండలంలోని ఆయా గ్రామాల్లోని స్థానిక ఆలయాల్లో భక్తులతో సందడి నెలకొంది.

**దిగుడు మెట్లను ప్రారంభించిన దాతలు:** పల్లె ప్రజల ఆరాధ్య దైవంగా కొలువబడుతున్న శ్రీకురుమూర్తి స్వామి ఆలయ దిగుడు మెట్లను దాతల సహకారంతో నిర్మించారు. స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా వేలాదిగా తరలించే భక్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కొండపై నుంచి దిగువ కొండ వరకు దాతల సహకారంతో మెట్లను నిర్మించారు. తొలి ఏకాదశి పర్వదినాన ఆలయ ఈఓ మదనేశ్వర్‌రెడ్డి, చైర్మన్ ప్రతాప్‌రెడ్డి సమక్షంలో వేద పండితుల పూజలఅనంతరం దిగుడు మెట్లను దాతలు ప్రారంభించారు. దిగువ మెట్లకు సహకరించిన దాతలను దేవస్థానం తరపున శాలువాలతో సత్కరించారు. ఆలయ అభివృద్ధిలో దాతల కృషి ఎంతోఉందని ఆలయ ఈఓ, దేవస్థాన చైర్మన్లు తెలిపారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు శేఖర్‌రెడ్డి, నాగరాజు, అనిల్‌గౌడ్, శంకర్, వడ్డెమాన్ నాగాజు, ఆలయ అర్చకులు, సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా శ్రీకందూరి రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఎస్ఐ

**అడ్డాకుల, జూన్29, ప్రభాతవార్త:** అడ్డాకుల మండలం కందూరు గ్రామ శివారులో దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ కందూరి రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు తొలి ఏకాదశి సందర్భంగా మండల ఎస్ఐ మాధవరెడ్డి కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్, అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు చల్మారెడ్డి, అలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

**బీజేపీ మహిళా మోర్చా అధికార ప్రతినిధి రోజా రమణి**

**వీపనగండ్ల, జూన్29, ప్రభాతవార్త:** మహిళలకు రాజకీయంగా ప్రాధాన్యత ఇస్తున్నదని ఎల్లేని సుధాకర్ రావు ఒక్కడే మహిళా చైతన్య యాత్ర రెండవ విడత 23వ రోజు మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో నిర్వహించారు. రాష్ట్ర మహిళా మోర్చా అధికార ప్రతినిధి కొమారి రోజా రమణి మాట్లాడుతూ.. కొల్లాపూర్ నియోజకవర్గంలో గత , ప్రస్తుత పాలకులు మహిళలను ఓట్ల కోసం మాత్రమే అనే విధంగా చూసింద్రని, మహిళలు అందరూ ఒక్కటై రాజకీయంలో పెద్దపీఠం వేసుకుని భారతీయ జనతా పార్టీతో ముందుకు నడవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకి వివరించారు. కొల్లాపూర్‌లో మహిళల కోసం కుట్టు పరిశ్రమ తన ఇంట్లో నడుస్తుందని పరిశ్రమలో 100 మంది ఆడపడుచులు ఉపాధి పొందుతున్నారని స్పష్టం చేశారు. అనంతరం గ్రామంలో పర్యటించి సమీపంలో ఉన్న మహిళలతో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఇప్పటికే కోచింగ్‌ల ద్వారా వేల మంది మహిళల గుండెల్లో నిలిచిన నేత అని వారు ఇప్పుడు ఉన్నత స్థానాల్లో ఉన్నామని అన్నారు. ఎల్లేని స్థాపించిన లోటస్ గర్మేడ్స్‌లో ఉపాధి పొందుతున్న మహిళలు వారి ఇల్లు గడుస్తుందని, ఎంతోఋణపడి ఉన్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాన్‌గల్ మండలఅధ్యక్షురాలుపల్లవి, గ్రామబీజేపీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



మహిళా చైతన్య యాత్రలో మాట్లాడుతున్న రోజా రమణి

# మాజీ మంత్రి చిన్నారెడ్డిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి



మాజీ మంత్రి చిన్నారెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఐకి వినతిపత్రం అందజేస్తున్న హిందూ వాహిని సభ్యులు

**వనపర్తి టౌన్, జూన్29, ప్రభాతవార్త:** హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి చిన్నారెడ్డిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని హిందూ వాహిని జిల్లా శాఖ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా హిందూ వాహిని విభాగ్ కన్వీనర్ అభిలాష్ హొదేకర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి చిన్నారెడ్డి హిందువుల మనోభావాలను దెబ్బ తీసేలా సోషల్ మీడియాలో బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతూ, అందులో ఆవు ఫోటో పోస్టులు పెట్టుకుని పరోక్షంగా ఆవులు గోవధను చేయమని తెలియజేస్తు శుభాకాంక్షలు తెల పడం చాలా బాధకరమని అన్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా దర్గాల జోలికి వస్తే తుపాకులతో కాల్చేస్తా అని, వనపర్తి అంటేనే శాంతికి నిలయ మైందని, ఒక వైపు గన్ కల్చర్, మరో వైపు హిందువులను కించపరిచే విధంగా సోషల్ మీడియాలో పోస్టులు కలకలం, హిందువుల ఆరాధ్య దైవంగా పూజించే జాతీయ జంతువు గోమాత పోస్టు పెట్టుకుని హిందువులను రెచ్చగొట్టే విధంగా రాజకీయ ఓటు బ్యాంక్ కోసం హిందువులను కించపరిచేలా చేస్తున్న మాజీ మంత్రి పోస్టులను హిందూ వాహిని తీవ్రంగాఖండిస్తుందని అన్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఎస్ఐకు వినతి పత్రం అందజేసి మాజీమంత్రిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ అరుణ్ గౌడ్, జిల్లా కార్యకర్తలు గుర్రంనరేష్, హర్ష, నరేష్‌గౌడ్, పట్టణ కార్యకర్తలు నంద, మూర్తి, వినయ్, శివ, తదితర హిందూ వాహిని కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈద్గాను ప్రారంభించిన సర్పంచ్



సర్పంచ్‌ను సన్మానిస్తున్న ముస్లిం సోదరులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్29 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని కుమ్మెర గ్రామంలో నూతనంగా నిర్మించిన ఈద్గాను గురువారం బక్రీద్ నమాజ్ సందర్భంగా కుమ్మెర సర్పంచ్ గడ్డంపల్లి శ్రీదేవి తిరుపతిరెడ్డి ప్రారంభించారు. తెలంగాణలో గంగ జమున తహజీబ్‌ను కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. మస్జిద్ కమిటీ అధ్యక్షులు ఎంబీ. షబ్బీర్, ఉపాధ్యక్షులు మొహమ్మద్ యూసుఫ్‌బాబాలు మాట్లాడుతూ ఈద్గా నిర్మాణాన్ని చేపట్టినందుకు గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులు, అధికారులకు ముస్లిం సోదరుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ శ్రీదేవి, ఆమె భర్తబీఆర్ఎస్ నాయకులు తిరుపతిరెడ్డిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. బక్రీద్ పర్వదినం సందర్భంగా గురువారం ఈదుల్ అజహ నమాజ్‌తో ఈద్గా ప్రారంభోత్సవం చేపట్టారు. నిర్మాణాన్ని చేపట్టిన సర్పంచ్, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, అధికారులకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నమాజ్ అనంతరంముస్లిం సోదరులకుసర్పంచ్ శ్రీధేవితిరుపతిరెడ్డిలు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీశ్రీ పాగుంట లక్ష్మి వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న గద్వాల ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి



**కేటిదొడ్డి, జూన్29 ప్రభాతవార్త:** పాగుంట లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాల యాన్ని గురువారం తొలి ఏకాదశి సందర్భంగా గద్వాల ప్రిన్సిపల్ సీనియర్ జడిన కవితదేవి సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా కేటిదొడ్డిమండల ఎస్సై వెంకటేష్ కూడా స్వామివారిని దర్శించుకున్నారు.

## ఎగిసిపడుతున్న నిర్లక్ష్యం



మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ అవుతున్న దృశ్యం

**చిన్నచింతకుంట, జూన్ 29 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అమ్మాపూర్ గ్రామ సమీపంలోని శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానానికి వెళ్లే ప్రధాన రహదారి పక్కన మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ అయినా మిషన్ భగీరథ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల వృధాగా నీళ్లు వెళ్తున్నాయని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. పైప్‌లైన్ లీకేజీ కారణంగా వృధాగా వ్యవసాయ పొలాల్లోకి వెళుతున్నాయి. మిషన్ భగీరథ అధికారులు వెంటనే పైప్‌లైన్ లీకేజీ మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఇంటింటా ఇన్నోవేటర్‌కు ఆహ్వానం

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్29, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లాలోని అన్ని రంగాల ప్రజలకు, విద్యార్థులకు, మేధావులకు పారిశ్రామిక రంగం, వ్యవసాయ రంగం, గృహిణులు, యువతకు గత సంవత్సరం మాదిరిగానే ఇంటింటా ఇన్నోవేటర్ అనే కార్యక్రమం టీఎస్ఐసీ మన ముందుకు వచ్చిందని డీఈవో రవీందర్ తెలిపారు. నిజ జీవితంలో ఎదురయ్యే సమస్యలకు మీ వంతుగా చిన్న చిన్న పరిష్కారం ఏవిధంగా ఉంటాయో వాటిని ఒక వీడియో రూపంలో తీసి దానికి సంబంధించిన నాలుగు ఫోటోలు జతచేసి సాధారణ బయోడేటాతో ఇంటింటీఇన్నోవేటర్ వాట్సాప్ నెంబర్ 9100678543కు పంపించాలన్నారు. ఐడియాలను జూలై5 వరకు పంపించాలని సూచించారు. వీటి నుంచి అత్యుత్తమమైన వాటిని రాష్ట్ర స్థాయి బృందంఎంపిక చేసి వారికి ఆగస్టు 15న జరిగే కార్యక్రమంలో కలెక్టరేట్ చేతులమీదుగా సర్టిఫికేట్ ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు జిల్లా సైన్స్ అధికారి బి శ్రీనివాసులు నెంబర్ 8897155001ను సంప్రదించాలన్నారు.

# అమరచింత ఉద్యమ గళం మూగబోయింది

- ◆ సాయిచంద్ హఠాన్మరణంతో శోకసముద్రంలో అమరచింత
- ◆ అమరచింతలో కన్నీరు మున్నీరైన వారి బంధువులు, స్నేహితులు
- ◆ కడసారి సాయిచంద్‌ను చూడడానికి హైదరాబాద్ తరలిన ప్రజలు, శ్రేయోభిలాషులు

**అమరచింత, జూన్29, ప్రభాతవార్త:** ఉద్యమగళం అమరచింత ముద్దుబిడ్డ ఇక్కడి కీర్తిని తన పాటతో రాష్ట్రంతో పాటు దేశానికి చాటిన సాయిచంద్ ఇక లేరు అని చెప్పడానికి చింతించక తప్పదు. విద్యార్థి దశ నుంచే తమ పాటతో ఉర్రూతలూగించిన సాయిచంద్ తెలంగాణ ఉద్యమ సమయంలో అంచెలంచెలుగా ఎదిగి అమరచింత కీర్తిని చాటి చెప్పారు. గొప్ప భవిష్యత్ ఉన్న ఈ గాయకుడు గురువారం తెల్లవారు జామున గుండెపోటుతో మృతిచెందడం అమరచింత ప్రజలకు వారి బంధువులకు, స్నేహితులకు తీరని శోకాన్ని మిగిల్చింది.

**గాయకుడు సాయిచంద్ నేపథ్యం:** గుండెపోటుతో మృతి చెందిన గాయకుడు సాయిచంద్ వనపర్తి జిల్లా అమరచింత గ్రామంలో 1984లో వెంకట్ రాములు, మణెమ్మ దంపతులకు రెండో కుమారుడుగా జన్మించాడు. ఒకటి నుంచిఐదో తరగతి వరకు అమరచింతలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్లో ఆరు నుండి పదో తరగతి వరకు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో, ఇంటర్ ఆత్మకూరు ప్రభుత్వజూనియర్ కళాశాలలో చదివాడు. డిగ్రీ హైదరాబాద్ సిటీ కాలేజీలో, పీజీ ఉస్మానియా యూనివర్సిటీలో విద్యాభ్యాసం చేసిన సాహిత్యం విద్యార్థి దశ నుంచి పీడీఎస్‌యులో చురుకుగా ఉంటూ అనేక వేదికల్లో పాటలుపాడేవారు. తెలంగాణ ఉద్యమ సమయంలో సాయిచంద్ ఉద్యమంలో పాల్గొని రాతి బొమ్మల్లోన కొలువైన శివుడా అనే పాటతో అప్పటిఉద్యమ నాయకుడు, ప్రస్తుత సీఎంకేసీఆర్ దృష్టిని ఆకర్షించాడు. దీంతో సాయిచంద్ ఉద్యమ సమయంలో ఎదుగుతూ తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాడు. సాయిచంద్ కృషిని సీఎం కేసీఆర్ గుర్తించి ఈ మధ్యనే రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ పదవిని అప్పగించారు. దీంతో తమ అమరచింత గ్రామానికి చెందిన సాయిచంద్ అంచెలంచెలుగాఉన్నత శిఖరాలకు ఎదుగుతారని ఆశిస్తున్న ఈ తరుణంలోనేఆయన మరణంఅమరచింత వాసులను శోకసంద్రంలో ముంచింది.



భార్య పిల్లలతో సాయిచంద్(ఫైల్)



సాయిచందు మరణ వార్త విని విలపిస్తున్న తండ్రి వెంకట్ రాములు



సాయిచంద్ పెళ్లి నాటి ఫోటో



సాయిచంద్ కుటుంబ సభ్యులు ఓదార్చడానికి హైదరాబాద్‌లోని ఆసుపత్రికి వెళ్లిన ఎమ్మెల్యే దంపతులు

సాయిచంద్‌భార్య రజినితోపాటుఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.

**సాయిచంద్ కుటుంబ సభ్యులను ఓదార్చిన ఎమ్మెల్యే చిట్టెం దంపతులు**

గుండెపోటుతో మృతి చెందిన గాయకుడు సాయిచంద్ మరణ వార్త విన్న వెంటనే హైదరాబాద్‌లో ఉన్న మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సతీమణి చిట్టె సుచరిత దంపతులు హుటాహుటిన జూబ్లీహిల్స్ కేర్ ఆసుపత్రికి వెళ్లారు. సాయిచంద్‌కు నివాళులర్పించి అక్కడ ఉన్న వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యేదంపతులు ఓదార్చారు. తమ నియోజకవర్గంలోని అమరచింతకు చెందిన సాయిచంద్ హఠాన్మరణం తమకు తీరనిబాధను మిగిల్చిందని వారన్నారు. సాయిచంద్ మృతి తమకు తీరని లోటు అని వారన్నారు.




విద్యార్థి దశలో తన గళాన్ని వినిపిస్తున్న సాయిచంద్ (ఫైల్)



తల్లి వర్ధంతిలో సాయిచంద్ కుటుంబ సభ్యులు (ఫైల్)



(ఫైల్)



సాయిచంద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తోటి క్లాస్‌మేట్స్

# సాయిచంద్ మరణం తీరని లోటు

**- మరణవార్త దిగ్భ్రాంతికి గురి చేసింది**

**- మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వేణు యాదవ్**



సాయిచంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**పెద్దమందడి, జూన్29, ప్రభాతవార్త:** కవి, గాయకుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి, పేదలకు మేలు జరగాలని తపించే ఎంతో భవిష్యత్ ఉన్న భావి నాయకుడిని తెలంగాణ కోల్పోయిందని, పాలమూరు జిల్లా మీద ఎంతో అవగాహన ఉన్న యువ మేధావి అని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వేణుయాదవ్ అన్నారు. సాయిచంద్ మరణవార్త విని తట్టుకోలేకపోతున్నామని, తన ఆట, పాట విన్న తెలంగాణ నేడు షాక్‌లో ఉన్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్ చిత్రపటానికిపూలమాలలు నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో పెద్దమందడి జడ్పీటీసీ రఘుపతిరెడ్డి, జిల్లా నాయకులు డిఎస్ మహేష్, మండల పార్టీ అధ్యక్షుడు వేణు యాదవ్, బలీదుపల్లి సర్పంచ్ నరసింహా, బలీదుపల్లి ఎంపీటీసీగణేష్, పార్టీ నాయకులు శ్రీధర్, గురుభాస్కర్‌రెడ్డి, బాలురెడ్డి, రఘువర్ధన్‌రెడ్డి, సుక్కరి యాదయ్య, కొండన్న, కురుమూర్తి, శ్రీనివాస్, బొడ్డప్ప, దయ్యాల ఆంజనేయులు, దయ్యాల జమ్ములు, ఉద్యమకారులు మలక్ సురేష్, తిరుపతి యాదవ్, ఆంజనేయులు ఉన్నారు. పెద్దమందడి మండలం వెల్టూరు స్టేజీ వద్ద సాయిచంద్ చిత్రపటానికి తెలంగాణ ఉద్యమకారులు, అభిమానులు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు నివాళులర్పించారు.



సాయిచంద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**అడ్డాకుల, జూన్29, ప్రభాతవార్త:** రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్ మృతికి సంతాపం తెలుపుతు మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించినివాళులర్పించారు. తెలంగాణ మలిదశ ఉద్యమకాలం నుండి తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత వరకు సాయిచంద్ అందించిన సేవలను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. యువ గాయకుడు కళాకారుడి గొంతు అకాలంగా మూగబోయిందని సాయిచంద్ అకాల ఆకస్మిక మరణం కలిచివేసిందని, బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. నివాళులర్పించిన వారిలో మండల సింగిల్‌విండో అధ్యక్షులు జితేందర్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు ఖాజా ఘోరి, మండల యూత్ అధ్యక్షులు ఎలుసరి బాలరాజు, మహేష్ యాదవ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు జహంగీర్ ఘోరి, నాయకులు బొడ్డు రమేష్, పురేందర్ రెడ్డి, లక్ష్మయ్య, కిన్నెర, దానియెలు, శ్రీనివాస్‌గౌడ్, వెంకటేష్, రాము, రవి, రాజేందర్, చంద్రకాంత్, సాయన్న, ప్రశాంత్, రాజు, యువకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

**కన్మనూరులో:** అడ్డాకుల మండలం కన్మనూరు గ్రామంలో గాయకుడు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్ మృతికి సంతాపం తెలుపుతూ, సాయిచంద్ చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సర్పంచ్ సుమతమ్మ భీమ్‌రెడ్డి, మాజీ గ్రామపార్టీ అధ్యక్షులు రాఘవేంద్రసాగర్, శ్రీనివాసులు, బాలస్వామి, మల్లేష్, సత్యనారాయణరెడ్డి, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

**వీపనగండ్ల, జూన్29, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీకి చెందిన రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ సాయిచంద్ బుధవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందడం మమ్మల్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ ప్రగాఢ సానుభూతి తెలిపారు. పీడీఎస్‌యు విద్యార్థి సంఘంలో చాలా చురుకుగా పని చేశారని, తన పాటలతో తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని, తన పాటలతో ఎంతో మంది ప్రజలను భావోద్వేగానికి లోను అయ్యేట్లుగా పాటలు పాడారని, అలాంటి కళాకారుడు ఈ రోజు మన మధ్యలో లేకపోవడం చాలా బాధకరమని వారన్నారు. కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి మురళి, అధ్యక్షుడు శరత్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్‌రెడ్డి, సాయిచంద్ మృతి పట్ల తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.



నివాళులర్పిస్తున్న టిఆర్ఎస్ నేతలు

**కోయిల్‌కొండ, జూన్ 29 ప్రభాతవార్త:** ఉద్యమ కెరటం మూగబోయి నేల రాలింది. తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు, గాయకులు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పోరేషన్ చైర్మన్ సాయిచంద్ అకాల మరణం చెందడంతో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బి.కృష్ణ నేతృత్వంలో మండల కేంద్రమైన కోయిల్‌కొండలోని స్వామి వివేకానంద చౌరస్తా ప్రాంతంలో సాయిచంద్ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. సాయిచంద్‌కు నివాళులర్పించిన వారిలో మండల జడ్పీటిసి సభ్యుడు విజయభ్కార్‌రెడ్డి, మండల వైస్ ఎంపిపి పారుపల్లి కృష్ణయ్య, మండల సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా రైతు సమన్వయ కమిటి సభ్యుడు, మండల బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు లక్ష్మి నారాయణగౌడ్, అభంగపట్టణం రామకృష్ణ, రాంరెడ్డి, అబ్దుల్ జహీద్, మండల టిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు వాసునాయక్, మాజీ ఎంపిటిసి రాజకుమార్, కె.రాజు పాల్గొన్నారు.



**ఇటిక్యాల, జూన్ 29 ప్రభాతవార్త:** ప్రజా గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల సహకార సంస్థ చైర్మన్ సాయి చందు గురువారం తెల్లవారు జామున గుండె పోటుతో మృతి చెందగా ఆయన మృతిపట్ల మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో ఎంపిపి స్నేహశ్రీధర్‌రెడ్డి మలిదశ ఉద్యమకారులు భీమేశ్వర్‌రెడ్డి, రవిందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా గాయకుడు సాయిచందు చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన పాటల ద్వారా ప్రజలను చైతన్య పరిచిన గాయకుడని ఆయన మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటని గుర్తు చేశారు. పాలమూరు, కృష్ణా, తుంగభద్ర లాంటి రెండు జీవనదులున్న పాలమూరులో ఆకలి చావులు ఎందుకున్నాయని తన పాటల ద్వారా సీమాంధ్ర పాలకులను ప్రశ్నించాడని స్నేహ శ్రీధర్‌రెడ్డి గుర్తు చేశారు. అంతేకాక తెలంగాణ వెనుకబాటుకు కారణం వలస పాలనే అని గుర్తించి స్వరాష్ట్రం కోసం తన స్వర్గాన్ని తెలంగాణ ప్రజలకు అంకితం ఇచ్చాడని తెలంగాణ ఏర్పాటు తర్వాత కూడా తెలంగాణ పునర్నిర్మాణం కోసం శక్తివంచన లేకుండా కృషి చేశారని వారు కొనియాడారు. సాయిచంద్ చిన్నతనంలోనే కన్నుమూయడం బాధాకరమని ఎంపిపి స్నేహశ్రీధర్‌రెడ్డి, భీమేశ్వర్‌రెడ్డి మలిదశ ఉద్యమకారులు, కన్నీటి పర్యంతమయ్యారు. సాయిచంద్ భౌతికంగా మనకుదూరమైనా తన పాటల రూపంలో తెలంగాణ గడ్డపై సజీవంగా ఉంటాడని వారన్నారు. ఈ కార్యక్రమంలో అమరుల బంధుమిత్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కావలి మణ్యం, సర్పంచ్ రవిందర్‌రెడ్డి, మలిదశ ఉద్యమకారుడు భీమేశ్వర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు శ్రీధర్‌రెడ్డి, కోటిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, రాగన్న, రాములు, శంకర్ నాయుడు, పెద్దలక్ష్మన్న, వీరబాబు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి మేఘారెడ్డి ఆర్థిక సాయం



మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న టీఎంఆర్ యువసేన నాయకులు

**పెద్దమందడి, జూన్29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గట్లఖానాపురం గ్రామంలో గురువారం నందిగామ శంకర్ మృతి చెందాడు. ఈ విషయాన్ని గ్రామ ఎంపీటీసీ దామోదర్ ద్వారా తెలుసుకున్న వనపర్తి నియోజకవర్గ నాయకులు, పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ దహనసంస్కారాలకు రూ.5వేలు పంపించారు. ఈ ఆర్థిక సాయాన్ని గ్రామ మాజీ సర్పంచ్ చింతకాయల వెంకటేష్ , టీఎంఆర్ యువసేననాయకులు నందిగామ శేఖర్, బగ్గీదాస్, తుఫాన్ శ్రీను, నందిగామ నరసింహ తదితరులు మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు.

## ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి రాజీనామా చేయాలి

### - టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఎర్రశేఖర్



రాజాపూర్‌లో ఆందోళనలో పాల్గొన్న ఎర్రశేఖర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్29, ప్రభాతవార్త:** ముదిరాజ్‌లపై కులాల పేరుతో వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ డిమాండ్ చేశారు. రాజాపూర్ మండల కేంద్రంలో ముదిరాజ్‌లు నిర్వహించిన నిరసనకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. బాధ్యతగల ఎమ్మెల్సీ పదవిలో ఉండి ఇష్టారీతిగా వ్యవహరించడంసరికాదన్నారు. ముదిరాజ్‌లకు క్షమాపణ చెప్పాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడుతామన్నారు.

## భక్తి శ్రద్ధలతో తొలి ఏకాదశి ఉత్సవాలు

**దేవరకద్ర, జూన్29 ప్రభాతవార్త:** దేవరకద్రలో గురువారం వివిధ దేవాలయాల్లో తొలి ఏకాదశి పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక చెన్నకేశవ స్వామి దేవాలయంలో తొలి ఏకాదశిని పురస్కరించుకుని వివిధపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారిని వివిధ రకాల పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన భక్తులుఅధిక సంఖ్యలోహాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**వనపర్తి టౌన్, జూన్29, ప్రభాతవార్త:** పట్టణంలో తొలి ఏకాదశి వేడుకలను భక్తులు గురువారం ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారు జామునుండే జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయానికి భక్తులు చేరుకుని హరి నామస్మరణ చేస్తు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుండి సాయంత్రం వరకు ఆలయం భక్తుల సందడితో కిటకిటలాడింది. భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి ఇబ్బందులు కలగకుండా చూశారు. సాయంత్రం ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఆయ్యలూరి రఘునాథచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి లక్ష తులసి పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు.

# ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలు

● మతసామరస్యానికి ప్రతీకగా పండుగలు నిర్వహించుకోవాలి: ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 29 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్‌లో ముస్లింలు బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధల మధ్య గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డున గల ఈద్గా వద్ద ముస్లింలు ఈదుల్ అజహ ప్రత్యేక నమాజును నిర్వహించుకున్నారు. బక్రీద్ పండుగ ప్రాముఖ్యతను జామే నిజామియాకు చెందిన అలీం మొహమ్మద్ షాకీర్ సిద్ధిఖీ, హఫీజ్ మహబూబ్ అలీలువివరించారు. బక్రీద్ ముఖ్యతను ప్రవక్త ఇబ్రహీం అలైహి సలాం త్యాగనిరతికి ప్రతీకగా నిలుస్తుందని వివరించారు. ఖుర్బానీ స్థోమత కలిగిన ప్రతి ఒక్కరిపై ఖచ్చితంగా ఇవ్వా లని ఖురాన్ చెబుతుందన్నారు. 7 తులాల బంగారం, 52 తులాల వెండి లేదా డబ్బు కలిగిన వారు ఖచ్చితంగాఖుర్బానీ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఇస్లాం ధర్మాన్ని ఆచరిస్తున్న వారు ఆలింలతో పాటు మత పెద్దలను నేరు గా సంప్రదించాలని, సమస్యలకు పరిష్కార మార్గాలను కనుగొనాలని సూచించారు. మొబైల్ రంగం అందుబాటులోకి రావడంతో ప్రతి ఒక్కరు దీనిని అనుసరించడం వల్ల తప్పులు చేస్తున్నారని, అలాంటి వారిని అలా ఎప్పుడు క్షమించడన్నారు. ఖురాన్ హదీస్‌లను ఏళ్ల తరబడి అధ్యయనం చేసిన అలీమ్‌లు, మొల్వీలను సంప్రదిస్తే వారు షరియత్‌కు అనుగుణంగా సమాధానం చెబుతారన్నారు. ఇస్లాం ధర్మం చూపినమార్గాన్ని సన్మార్గంలో అనుసరించినప్పుడు అది దేవుడు చూపిన మార్గం అవుతుందన్నారు. త్యాగాలకు ప్రతీకగా జరుపుకునే బక్రీద్‌పండుగను ప్రతిఒక్కరు సూక్ష్మంగా తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. అనంతరం హాఫీస్ మొహమ్మద్ అన్వర్ ఉల్ హక్ నక్ష్ బంది నిజామి ఈదుల్ అజహ నమాజ్ చదివించి ఖుద్బాను బోధించారు. అనంతరం వక్ఫ్ కాంప్లెక్స్ భవన నిర్మాణ కమిటీ కార్యదర్శి అబ్దుల్లాఖాన్ ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపడానికి వచ్చిన ప్రజా ప్రతినిధులకుకృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీ మల్లు రవి, నాగం శశిధర్‌రెడ్డిలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈద్గా వద్ద అని ఏర్పాట్లను ఘనంగా చేపట్టిన మున్సిపల్ అధికారులకు మున్సిపల్ పర్సన్ కల్పన వైస్ చైర్మన్ బాబురావు, ఇతర కౌన్సిలర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నమాజ్ అనంతరంఈద్గా వద్దముస్లింలకు మున్సిపల్ చైర్ పర్సన్ కల్పన భాస్కర్‌గౌడ్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

**కల్వకుర్తి, జూన్29, ప్రభాతవార్త:** మత సామరస్యానికి ప్రతీకగా పండుగలు నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిలు పేర్కొన్నారు. గురువారం కల్వకుర్తి నియోజకవర్గంలోని మండలాల్లో, గ్రామాల్లో ముస్లిం సోదరులు బక్రీద్ పర్వదిన వేడుకలను నిర్వహించుకున్నారు. వర్షం కారణంగా కొన్ని చోట్ల మసీద్‌లలో, వర్షం లేని చోట ఈద్గాల్లో ముస్లిం సోదరులు బక్రీద్ పర్వదినం యొక్క ప్రత్యేక నమాజ్‌ను గావించారు. కల్వకుర్తి పట్టణంలోని ముస్లిం సోదరులకు కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బృంగి ఆనంద్‌కుమార్, సిల్వర్ జూబ్లీక్లబ్ అధ్యక్షులు చింతల వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కొండూర్ గోవర్ధన్, నాయకులు గోపిరెడ్డి చిన్న రాంరెడ్డిలు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కుల, మత బేదాలు లేకుండాశాంతియుత వాతావరణంలో పండుగలు నిర్వహించుకొని శాంతిని నెలకొల్పలాన్నారు. త్యాగానికి ప్రతీకగా బక్రీద్ పండుగ నిలుస్తుందని, ముస్లిం సోదరులకు పండగకు ఎవ్వరు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని సూచించారు. ఈద్గాలు, మసీదల వద్ద ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తులు నిర్వహించి పండుగ వేడుకలను ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో ముస్లిం సోదరులు ఉన్నారు.

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్29, ప్రభాతవార్త:** బక్రీద్ పండుగను ముస్లిం సోదరులుగురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. జిల్లా వ్యాప్తంగా ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చిన్నారులు, పెద్దలు ఉదయాన్నే లేచి భక్తిశ్రద్ధలతో నూతన వస్తువులు ధరించి ఈద్గాల వద్దకు చేరుకున్నారు. జడ్చర్లలోని ఈద్గా వద్ద టీపీసీసీ జనరల్ సెక్రెటరీ జనంపల్లి అనిరుధ్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడుఎర్రశేఖర్ ముస్లింలకుపండుగ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా అనిరుధ్‌రెడ్డి మాట్లాడుతూ త్యాగానికి ప్రతీక బక్రీద్ అని అందరూ సుఖసంతోషాలతో పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. అల్లా దయ అందరిపై ఉండాలని కోరారు. నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అల్లాను ప్రార్థించారు.

**కోయిల్‌కొండ, జూన్ 29 ప్రభాతవార్త:** మండలంలో గురువారం బక్రీద్ పర్వదిన వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రమైన కోయిల్‌కొండలోని ముస్లిం సోదరులు గ్రామం నుంచి ఊరేగింపుగా బయలుదేరి ఈద్గా దగ్గరకు చేరుకుని అల్లాను స్మరిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఈద్ ముబారక్ అంటూ ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ పండగ శుభాకాక్షలు తెలుపుకున్నారు. బక్రీద్ పర్వదిన వేడుకల సందర్భంగా ముస్లిం సోదరులకు గ్రామ సర్పంచ్ బి. కృష్ణ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

**వనపర్తి టౌన్, జూన్29, ప్రభాతవార్త:** భక్తికి త్యాగానికి సహనానికి ప్రతీకగా భావించే బక్రీద్ పర్వదిన వేడుకలను ముస్లింలు గురువారం జిల్లా కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ఈద్గా వద్దకు చేరుకుని భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అల్లా తమపై చల్లని చూపు చూడాలని వేడుకున్నారు. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గా వద్దకు పలువురు ప్రజాప్రతినిధులు చేరుకుని ముస్లింలకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, వ్యవసాయ మార్కెట్‌యార్డు కమిటీ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, పలువురు బీఆర్ఎస్ నాయకులు ఈద్గా వద్ద ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

**లింగాల, జూన్ 29 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని స్థానిక ఈద్గా మైదానంలో గురువారం బక్రీద్ పండగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. మొల్సబ్ ఆధ్వర్యంలో బక్రీద్ పండగ నమాజును చదివారు. ఈ సందర్భంగా కుర్బానీ గొప్పతనం గురించి ముస్లిం సోదరులకు తెలిపారు. ఖుర్బానీ అంటే బలిదానం ఇవ్వడం, త్యాగం అనే అర్థాలున్నాయని ముస్లిం పెద్దలు అన్నారు. ఖుర్బానీ ఇవ్వడానికి హాజరత్ ఇబ్రహీం అనే ప్రవక్త త్యాగమే కారణమని చెప్తారు. ఇక బక్రీద్ రోజున మాంసాన్ని మూడు బాగాలుగా చేసి ఒకభాగం పేదలకు, రెండో భాగం బంధువులకు మరో భాగం తన కుటుంబం కోసం వినియోగించడం ఆనవాయితీ అని ముస్లిం సోదరులు తెలిపారు. ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని అల్లాను వేడుకుని దువా చేశారు. ఈద్గా మైదానంలో పాల్గొని బక్రీద్ పండగను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ముస్లింలు ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**చిన్నచింతకుంట, జూన్ 29 ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాలలో ముస్లిం సోదరులు గురువారం బక్రీద్ పండగను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో అహ్మదీయ, మహ్మదీయ ముస్లిం సోదరులు తమ తమ ఈద్గాల వద్దకు చేరుకుని ఖురాన్ పఠనాన్ని మత పెద్దలు వివరించారు. అల్లాను స్మరించుకుని నమాజ్ చేశారు. మండల కేంద్రంతో పాటు బండర్‌పల్లి, లాల్‌కోట, పల్లమర్రి, పర్దీపూర్, నెల్లికొండి, వడ్డెమాన్, సీతారాంపేట, దమగ్నాపూర్, మద్దూరు, కురుమూర్తి, అమ్మాపూర్, గూడరు, తిరుమలాపూర్, అప్పంపల్లి, ముచ్చింతల, ఉంద్యాల గ్రామాలలో ముస్లిం సోదరులు బక్రీద్ పండగను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. త్యాగానికి ప్రతీకగా బక్రీద్ పండగను జరుపుకుంటామని ముస్లిం సోదరులు తెలిపారు. ప్రత్యేక ప్రార్థనలనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ చెప్పుకున్నారు.



నమాజ్ చదువుతున్న ముస్లిం సోదరులు



ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకుంటున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



ముస్లిం సోదరులు ఏజాజ్‌ను ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్సీ



ముస్లిం సోదరులకు శుభాకంక్షలు తెలుపుతున్న అనిరుధ్‌రెడ్డి







బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతున్న మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ , మార్కెట్ యార్డు చైర్మన్ పలుస రమేష్‌గౌడ్





ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లిం సోదరులు

## చుక్కల్లో కూరగాయల ధరలు

- సెంచరీ కొట్టిన ఉల్లి
- రూ.500 నోటు ఇచ్చినా బ్యాగు నిండదు
- భారీ వర్షాలతో తగ్గిన దిగుమతులు
- ఉక్కిరిబిక్కిరి అవుతున్న సామాన్యులు



**వనపర్తి, జూన్29, ప్రభాతవార్త:** కూరగాయల ధరలు అమాంతం పెరగడంతో సామాన్యులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. లాక్‌డౌన్‌లో సాధారణంగా ఉన్న కూరగాయల ధరలు రెండు నెలల నుండి భారీగా పెరిగాయి. ముల్లంగి, బీన్స్, వంకాయ మినహా అన్నిరకాల కూరగాయల ధరలు మండిపోతున్నాయి. మార్కెట్‌కు రూ.500నోటు తీసుకెళ్తే వారం సరిపడా కాయగూరలు రాని పరిస్థితి. ఉల్లి మళ్లీ కన్నీళ్ల తెప్పిస్తుంది. క్యారెట్ కూడా రూ.100 పలుకుతోంది. చౌడేకాయలురూ.65గా అమ్ముడవుతున్నాయి. దేశవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలే ధరలు పెరగడానికి కారణమని వ్యాపారులు చెబుతున్నారు. మహారాష్ట్ర, ఆగ్రా, కర్ణాటక, తెలంగాణ తదితర ప్రాంతాలలో భారీ వర్షాల వల్ల సాగుచేసిన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. మళ్లీ సాగు చేయడానికి కూడా పరిస్థితులు అనువుగా లేకపోవడంతో సాగు పూర్తిగా తగ్గింది. అక్కడి నుండి ఇక్కడికి దిగుమతులు లేకపోవడం కూడా ధరలు పెరగడానికి కారణమని వ్యాపారులు పేర్కొంటున్నారు. మన రాష్ట్రంలో పండించే కూరగాయలు ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయడం వల్ల ఇక్కడ కొరత ఏర్పడుతోందన్న వాదనలు వినిపిస్తున్నాయి.

**అమాంతం పెరిగిన ధరలు:** కూరగాయల ధరలు మూడింతల నుండి నాలుగింతల వరకు పెరిగాయి. మహారాష్ట్ర నుండి ఉల్లిపాయలు, బీన్స్ , ఆగ్రా నుండి బంగాళదుంప, కర్ణాటక నుండి మిరప, కాకర తదితర కూరగాయలు మన రాష్ట్రానికి దిగుమతి అవుతుంటాయి. భారీ వర్షాల నేపథ్యంలో దిగుమతులు పూర్తిగాపడిపోవడం, వచ్చే అరకొర కూరగాయలకు డిమాండ్ పెరగడంతో ధరలు విపరీతంగా పెరిగినట్లు మార్కెట్ వర్గాల సమాచారం. ముల్లంగి, టమాటా, వంకాయ ధరలు మాత్రం ఓ మోస్తారు ధరలు పలుకుతుండడంతో సామాన్యులకు కొంత ఊరటనిస్తోంది.

**కన్నీళ్లు తెప్పిస్తున్న ఉల్లి:** ప్రస్తుతం ఉల్లిపాయల ధర కన్నీళ్లు తెప్పిస్తోంది. కిలో ఉల్లి రూ.100 ధర పలుకుతుండగా, క్యారెట్ కిలో వంద రూపాయలు, బెండకాయలు కిలో రూ.50, చౌడేకాయలు కిలో 65 ధర పలుకుతున్నాయి. డిమాండ్‌కు తగ్గట్టుగా దిగుబడులు లేకపోవడంతో ధరలు పెరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు.



**కొనాలంటే భయపడాల్సిందే : ధనమ్మ, కేతేపల్లి**

కూరగాయల ధరలు అమాంతం పెరగడంతో కొనాలంటే భయంగా ఉంది. 500 రూపాయలు పెట్టి కాయగూరలు కొనుగోలు చేసినా కనీసం వారానికి కూడా సరిపోవడం లేదు. ఈ స్థాయిలో ఇటీవల కాలంలో ధరలు చూడలేదు. కాయగూరలకే సంపాదనంతా సరిపోయేలా ఉంది.



**ధరలు చూస్తేనే భయం : బి.మంజుల, జగత్‌పల్లి**

కూరగాయల సంతకు వెళ్లి ధరలు అడిగితే భయం వేస్తోంది. ఏదైనా కిలో రూ.50 నుండి ఆపై ధర పలుకుతోంది. దీంతో ఒక్కొక్క రకం పావు కేజీ ప్రకారం కొనుగోలు చేస్తున్నాం. రూ.500 నుండి రూ.600 వరకు ఖర్చు పెట్టినా బ్యాగ్ నిండదు. ప్రభుత్వమే సామాన్యులకు కూరగాయల ధరలు అందుబాటులో ఉండేలా చొరవ చూపాలి.

# మిడ్జిల్ పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ నిర్వహించిన జిల్లా ఎస్పీ





పోలీస్ సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ

**మిడ్జిల్, జూన్ 29 ప్రభాతవార్త:** వార్షిక తనిఖీలలో భాగంగా గురువారం జిల్లా ఎస్పీ కె.నరసింహ మిడ్జిల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది విధులను స్టేషన్ రికవర్డను తనిఖీ నిర్వహించి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ పోలీస్ సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయాని తెలుసుకుని సర్వీస్‌కు సంబంధించిన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఫంక్షనల్ వర్టికల్ వారిగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది యొక్క వివరాలు వారు నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలందించాలని సూచించారు. ప్రజలతో మర్యాద పూర్వకంగా మాట్లాడాలని ఫిర్యాదుదారులందరికి ఒకే రకమైన సేవలు అందించాలని సూచించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజలతో సత్సంబంధాలు మరింత పెంపొందించుకోవాలని శాంతిభద్రత సమస్య తలెత్తకుండా చూసుకోవాలని సూచించారు. తరచూ ప్రాపర్టీ మానవ సంబంధాల నేరాలకు తరచు పాల్పడే వారిపై సస్పెక్ట్ రౌడీ షీటు ఓపెన్ చేయాలని స్టేషన్ రికార్డును ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలని ఇసుక పిడిఎస్ రైస్ నకిలీ సీడ్స్ అక్రమ రవాణాపై పూర్తి నిఘా ఉంచి విజిటుబుల్ పోలీసింగ్ పెంచాలనిసూచించారు. ప్రతిరోజు పోలీస్ అధికారులు సిబ్బంది సమయం దొరికినప్పుడు వ్యాయామ, యోగ, ధ్యానము వాకింగ్ చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏ తరహా కేసులు ఎక్కువ నమోదవుతున్నాయి అనిఅడిగి తెలుసుకున్నారు. గత మూడు సంవత్సరాలనుండి నమోదువుతున్నకేసుల గురించి కంపాంటింగ్ స్టేట్మెంట్ పరిశీలించి అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న సీడీ ఫైల్స్‌ను పెండింగ్ ట్రయల్‌లో ఉన్న సీడీ ఫైళ్లను గ్రేస్ కేసెస్‌లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు పాత నేరస్తులను తనిఖీ చేయాలని ఎస్సైకి సూచించారు. విధి నిర్వహణలో రోల్ క్లారిటీ, గోల్డ్ క్లారిటీ ప్రతి ఒక్కరు తెలిసి ఉండాలన్నారు. ప్రజలరక్షణ గురించిఎల్లవేళలా అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ, మార్గదర్శక ఉంచాలని పోలీస్ సిబ్బంది ప్రో యాక్టింగ్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ మహేష్, డిసిఆర్‌డి డీఎస్పీ రమణరెడ్డి, జడ్చర్ల సిఐ జమ్ములప్ప, ఎస్సై రామ్‌లాల్ నాయక్, ఐటి సెల్ రాజేశ్వర్‌రెడ్డి, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## శంకర సముద్రం నుండి మనిగిల్ల, పెద్దమందడి చెరువులకు ప్రత్యేక లిఫ్ట్ ద్వారా సాగునీరు

- మంత్రి నిరంజన్‌రెడ్డి కృషితో త్వరలోనే పనులు ప్రారంభం
- లిఫ్ట్ ఏర్పాట్లను పరిశీలించిన మనిగిల్ల రైతులు



లిఫ్ట్ ఏర్పాటు చేసే ప్రాంతాన్ని పరిశీలిస్తున్న మనిగిల్ల రైతులు

**పెద్దమందడి, జూన్29, ప్రభాతవార్త:** కొత్తకోట మండలం కానాయపల్లి శంకర సముద్రం ద్వారా పెద్దమందడి మండలంలోని మనిగిల్ల ఎంకన్న చెరువు పెద్దమందడి పెద్ద చెరువులకు సాగునీరు అందించేందుకు మినీ లిఫ్ట్‌ను ఏర్పాటు చేసేందుకు సర్వే నిర్వహిస్తున్నట్లు మనిగిల్ల ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ , మాజీ సర్పంచ్ కొండ రవీందర్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి కృషితో రెండు చెరువులకు సాగునీరు అందించే మినీ లిఫ్ట్‌పనులు ప్రారంభం కానున్నాయని వారుపేర్కొన్నారు. గురువారం మనిగిల్ల గ్రామానికి చెందిన రైతులతో కలిసి లిఫ్ట్ ఏర్పాటు సాధ్యఅసాధ్యాలపై గోపాల్‌పేట మండలం ఎంపీపీ భర్త తిరుపతయ్య రైతు లతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. లిఫ్ట్ ద్వారా సాగునీటిని ఎత్తిపోసేందుకు ఏర్పాట్లపై రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా మనిగిల్ల, పెద్దమందడి గ్రామాల రైతులు లిఫ్ట్ ఏర్పాటు పరిశీలన పట్ల హర్షం వ్యక్తం చేశారు. లిఫ్ట్ ఏర్పాట్లను పరిశీలించిన వారిలో మాజీ సర్పంచ్ మద్దిలేటి, మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పోతుల రామ్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ రామ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తెలుగుబాలరాజు, రాజవర్ధన్‌రెడ్డి, సుంచరమోని రాములు, పెద్దమందడి నాయకులు పుల్లయ్య యాదవ్, పురుషోత్తం రెడ్డి, ఊదరి రాములు, శేఖర్ యాదవ్, ముప్పూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## దేవాలయ అభివృద్ధికి విరాళమందించిన పాపిశెట్టి రాము



**వెల్దండ, జూన్ 29 ప్రభాతవార్త:** మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయస్వామి దేవాలయ అభివృద్ధికి సంఘ సేవకులు పాపిశెట్టి రాము 21 వేల విరాళాన్ని గురువారం గ్రామ సర్పంచ్ అంజినాయక్, దేవాలయ కమిటి సభ్యులకు అందించారు. దేవాలయాన్ని నాణ్యతగా త్వరగా నిర్మించి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాల్సిందిగా నిర్వాహకులకు సూచించారు.

## సాయిచంద్‌కు ఘన నివాళులు



సాయిచందుకు నివాళులర్పిస్తున్న దృశ్యం

**వెల్దండ, జూన్ 29 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమంలో తన గళంతో ఎన్నో పాటలు పాడి తనకంటూ చరిత్రలో ఒక పేజీని లిఖించుకున్న గొప్పకళాకారుడు తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థఛైర్మన్ సాయిచందు గుండెపోటుతో అకాల మరణం చెందడం చాలా బాధాకరమైన విషయం అని బిఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు జంగిలి యాదగిరి అన్నారు. సాయిచందు చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించి తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు చందు, వార్డు సభ్యులు శేఖర్, ప్రసాద్, గజినీ, శ్రీను, లింగం, వెంకట్, శ్రీను, జగన్, వంశీ, పవన్, గ్రామస్తులు పాల్గొన్నారు.



**ఇటిక్యాల, జూన్29 ప్రభాతవార్త:** ప్రజాగాయకుడు రాష్ట్ర గిడ్డంగుల సహకార సంస్థ ఛైర్మన్ సాయిచందు గురువారం తెల్లవారు జామున గుండెపోటుతో మృతి చెందగా హైదరాబాదులోని గుర్రంగూడలోని ఆయన నివాసంలో సాయిచందు భౌతిక కాయానికి మండల కేంద్రానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారులు గుమ్మా గోవర్ధన్, రాజు, మోహన్, నాగన్నలు నివాళులర్పించారు. ఆయన పార్థీవ దేహానిన చూసి కన్నీటి పర్యంతమయ్యారు. గాయకుడు సాయిచందు పాట ఎప్పటికి ప్రజల్లో ఉంటుందని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## సిలిండర్లు పేలి స్టోర్ రూమ్ దగ్ధం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 29 ప్రభాతవార్త:** కోడేరు మండల పరిధిలోని తీగలపల్లి గ్రామ సమీపంలోని మెగా కంపెనీలో స్టోర్ రూమ్‌లోని రెండు సిలిండర్లు గురువారం పేలడంతో స్టోర్ రూం పూర్తిగా దగ్ధమై అందులోని సామాన్లు పూర్తిగా కాలిపోయాయి. దీంతో సమాచారం అందుకున్న నాగంకర్నూల్ జిల్లా, కొల్లాపూర్ ఫైర్ అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకొని చేలరేగిన మంటలను ఆపివేశారు. స్టోర్ రూమ్‌లో ఎవరు లేకపోవడంతో ప్రాణహాని తప్పదని, ఊపిరి పీల్చుకున్నారు. సంఘటన స్థలానికి సీఐ యాలాద్రి చేరుకొని పరిశీలించారు. కార్యక్రమంలో కోడేరు ఎస్ఐ శేఖర్‌రెడ్డి, పెద్దకొత్తపల్లి రాజుయాదవ్ తదితరులు ఉన్నారు.